4న రాజమహేంద్రవరంలో ఆర్ట్ ఫెస్టివల్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఏప్రిల్ 4న లాలా చెరువు రహదారి మార్గంలో 'అమరావతి చిత్ర కళా వీధి ప్రదర్శన'ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతి కమిషన్ చైర్ పర్సన్ పి.తేజస్వి తెలిపారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను కల్చరల్ డైరెక్టర్ ఎం.మల్లిఖార్జునరావుతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ రాష్ట్రంలో కళలకి తిరిగి పూర్వ వైభవం తీసుకుని రావడానికి ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 500 మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణా ద్వారా వచ్చే నిధులతో రాజమండ్రిలోని దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రదర్శనలో పాల్గొనదలిచేవారు www. amaravatiartfestival.com ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

అంజలి ఆరోగ్యంపై ఆందోళన

- ఎటువంటి ప్రకటనా చేయని కిమ్స్ బొల్లినేని యాజమాన్యం
- హెల్త్ బులిటెన్ విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా
- ఎట్టకేలకు నిందితుడు దీపక్ అరెస్టు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆరోగ్య స్థితిపై అందరిలోనూ ఆందోళన నెలకొంది. బొల్లినేనిలో పనిచేస్తున్న ఉద్యోగి దీపక్ లైంగిక వేధింపులు భరించలేక ఈ నెల 24న బొల్లినేని ఆస్పత్రిలో విబి 10 ఎంజి ఇంజక్షన్ తీసుకుని నాగాంజలి ఆత్మహత్యా యత్నం చేసిన విషయం విధితమే. ఈ ఘటన జరిగి మూడు రోజులులైనా ఆమె ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన రాకపోవడంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది. ఆత్మహత్యా యత్నం జరిగిన తొలి రోజు నుంచి ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల ఆధ్వరంలో ఆందోళనలు జరుగుతనే ఉన్నాయి. అయినా యాజమాన్యం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నాగాంజలి ఆరోగ్య పరిస్థితితో పాటూ ఆమె ఆత్మహత్యా యత్నానికి కారకుడైన దీపక్ అనే వ్యక్తి ఏ ఉద్యోగం చేస్తారో సైతం కిమ్స్ బొల్లినేని యాజమాన్యం వెల్లడించలేదు. నాగాంజలికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నామని, ఆమె పరిస్థితి విషమంగా ఉందని మాత్రమే మూడు రోజులుగా చెబుతున్నారు. గురువారం కుటుంబ సభ్యులు లోనికి వెళ్లేందుకు ప్రయత్నించినా అనుమతించలేదు. మెరుగైన వైద్యం చేయించాలను కుంటే తీసుకెళ్లిపోవాలని యాజమాన్యం చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళనలో పడ్డారు.

బొల్లినేని ఆసపత్రి వద్ద కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

తీవ్ర మానసిక క్షోభకు గురై...

నాగాంజలి ఆత్మహత్యకు ముందు తీవ్రమైన మానసిక క్షోభ అనుభవించినట్లు ఆమె లేఖలో రాసిన వివరాలను బట్టి తెలుస్తోంది. దీపక్ తనను శారీరకంగా, మానసికంగా ఎంత వేధింపులకు గురి చేశాడో అందులో ఉంది. తనకు చనిపోవాలనే కాంక్ష ఏ మాత్రం లేనప్పటికీ తనకు ఎదురైన పరిస్థితుల్లో బతికి ఉపయోగం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఇంజక్షన్ వల్ల తాను మరణించే అవకాశం లేదని, బ్రెయిడ్ డెడ్‌కు మాత్రమే గురవుతానని తెలిపింది. 'చెల్లి జాగ్రత' అంటూ పేర్కొంది. సజీవంగా ఉన్నప్పుడే తన అవయవాలను ఇతరులకు దానం చేయాలని ఈ లేఖలో కోరింది.

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా

ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి ఆరోగ్య స్థితిపై కిమ్స్ బొల్లినేని యాజమాన్యం తక్షణమే హెల్త్ బులిటెన్ విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా డిమాండ్ చేశారు. కిమ్స్ బొల్లినేని ఎదుట ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఆస్పత్రి మెట్లపై పెద్ద స ఖ్యలో విద్యార్థులు కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ నాగాంజలి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి మూడు రోజులైందన్నారు. ఇప్పటి వరకూ ఆమె ఆరోగ్య స్థితి గతులను యాజమాన్యం అధికారికంగా విడుదల చేయకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఆమెను చూసేందుకు సైతం తల్లి దండ్రులను అనుమతించకపోవటం శోచనీయమన్నారు. కార్పొరేట్ సంస్థలో నిబంధనల ఉల్లంఘనకు తాజా ఘటన నిదర్శనమన్నారు. ఆస్పత్రుల్లో డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మత్తు ఇంజెక్షన్లు ఇచ్చే అవకాశం లేదని, మోతాదుకు మించి ఎవరు...ఎలా. ఇచ్చారని? ప్రశ్నించారు. ఆస్పత్రిలో వరుస పరిణామాల నేపథ్యంలో పాలనా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. ఆస్పత్రిలో మహిళలపై జరుగుతున్న వేధింపులకు నాగాంజలి సూసైడ్ నోట్ దర్పణం పడుతోందన్నారు. ప్రభుత్వమూ అదే విధంగా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రంగంలోకి దిగి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల అధ్యక్షులు భాస్కర్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ జ్యోతి, ఎస్ఎఫ్ జిల్లా నాయకులు కనక, జోసెఫ్, మేఘన, మౌలి, తేజ, ఆసిఫ్, నాగచైతన్య, దీపక్, హేమంత్, బాలాజీ పాల్గొన్నారు.

ఎట్టకేలకు నిందితుని అరెస్టు

నాగాంజలి ఆత్మహత్యాయత్నం కేసులో నిందితుడు దువ్వాడ మాధవరావు దీపక్‌ను పోలీసులు ఎట్టకేలకు గురువారం అరెస్టు చేశారు. ఈ మేరకు డిఎస్‌పి భవ్యకిషోర్ విలేకరులకు ఈ వివరాలను వెల్లడించారు. నిందితుని విద్యానగర్‌లోని అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. బాధితురాలి సుసైడ్ నోట్, నాగంజలి తండ్రి నల్లపు దుర్గారావు ఫిర్యాదు మేరకు నిందితునిపై కేసు నమోదు చేశామన్నారు. నిందితుడు బొల్లినేని హాస్పిటల్‌లో ఎజిఎంగా పని చేస్తున్నాడన్నారు. ప్రేమ పేరుతో బాధితురాలని మానసికంగా, లైంగికంగా వేధించాడని, శారీరకంగా

వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి

అనుభవించాడని ప్రాధమిక విచారణలో తేలిందన్నారు. నిందితుని తదుపరి విచారణ మేరకు రిమాండ్‌కు తరలించామన్నారు.

పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

నేలకొరిగిన పంటల పరిశీలన

ప్రజాశక్తి-గోకవరం

ఇటీవల గోకవరం మండలంలో కురిసిన వర్షాలకు కృష్ణుడిపాలెం, తంటికొండ, కొత్తపల్లి గ్రామాల్లో నేలకొరిగిన వరి, మొక్కజొన్న పొలాలను ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలతో కలిసి జెడి ఎస్.మాధవరావు గురువారం పరిశీలించారు. వరి, మొక్కజొన్న పంటలు పాక్షికంగా ముంపునకు గురయ్యాయన్నారు. ఎక్కడా నీరు నిలబడ లేదని, అక్కడక్కడ కొద్ది మేర వరి పంట నేల కొరిగిందన్నారు. కొద్దిపాటి యాజమాన్య పద్ధతులతో పంటను రక్షించుకోవచ్చని తెలిపారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు మాట్లాడుతూ వరి పంట పూర్తిగా ఒరిగి, కోతకు దగ్గరగా ఉంటే, తొందరగా కోతలు కోసుకోవాలన్నారు. వరి పంట పాక్షికంగా వాలి, పాలు పోసుకొనే దశ నుంచి గింజ గట్టి పడే దశలో ఉంటే, గింజ మొలకెత్తకుండా 5శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేసుకోవాలన్నారు. మొక్కజొన్న పంట కోతకు దగ్గరగా ఉన్న పొలాల్లో పాక్షికంగా ఒరిగిందని, గింజ పక్వానికి వచ్చిందన, తొందరగా కోతలు కోసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పర్యటనలో కోరుకొండ ఎడిఎ బికె.మల్లికార్జునరావు, వ్యవసాయ అధికారి రాజశ్రీ, విఎఎ దుర్గాభవాని, రైతులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో నూతన కార్యవర్గం ఇదే..

ఫ్యాప్టో నూతన కార్యవర్గం ఎన్నిక

రాజమహేంద్రవరం : ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (ఫ్యాప్టో) జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం రాజమహేంద్రవరం ఎన్‌జిఒ హోమ్‌లో జరిగింది. ఫ్యాప్టో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు కె.నరహరి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎస్‌టియు నుంచి జెడిఐజె డానియల్ బాబు అధ్యక్షులుగా, సెక్రటరీ జనరల్‌గా యుటిఎఫ్ నుంచి పి.జయకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పి.శేషబ్రహ్మం, వి.రవికుమార్, కార్యదర్శులుగా డి.దుర్గారావు, కె.డేవిడ్‌లివింగ్‌స్టన్, కెవి.రమణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రభుత్వం విలీనాలను ఉప సంహరించుకోవాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని నూతన కమిటీ డిమాండ్ చేసింది.

'వాష్' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడియం

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో వాష్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. గురువారం కడియం మండలం దుళ్ల హై స్కూల్లో రూ.15 లక్షలతో నూతనంగా నిర్మించిన భోజనశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రముఖ దాత యన్నమని లక్ష్మీపతి రూ.10 లక్షలతో హై స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడం, సైకిల్ స్టాండ్ నిర్మించడం, మినీ స్టేజి నిర్మించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు, పాఠశాలకు రంగులు వేయించి నందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దాతలైన యన్నమని లక్ష్మీపతి, చిట్టూరి వెంకన్న చౌదరి వాష్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్‌లను సత్కరించారు. అనంతరం స్థానిక ఎర్ర కాలనీలో రూ.7లక్షలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, హెచ్‌ఎం సంధ్యారాణి, నాయకులు మార్గాని సత్యనారాయణ, మజ్జి పద్మావతి, ముమ్మిడి దేవీనాగేశ్వరరావు, గుర్రపు సత్యనారాయణ, ప్రత్తిపాటి రామారావు చౌదరి, కంటిపూడి శ్రీను, ఆదిమూలం సాయి తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్'నిజం'



ఎన్నికలు ప్రశాంతం

జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంపిపి, ఉప సర్పంచ్, కో-ఆప్షన్ సభ్యుల స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికలన్నీ ఏకగ్రీవమయ్యాయి. గతంలో ఆయా పదవుల్లో ఉండగా కొంత మంది మృతి చెందారు. మరి కొంత మంది రాజీనామా చేశారు. దీంతో ఖాళీ అయిన ఈ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను నిర్వహించారు.

బిక్కవోలు ఎంపిపిగా సుమ ఏకగ్రీవం

ప్రజాశక్తి - బిక్కవోలు

బిక్కవోలు ఎంపిపిగా తోసిపూడికి చెందిన తేతల సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో 20 ఎంపిటిసి స్థానాలను గతంలో వైసిపి గెలుచుకుంది. ఆ సమయంలో ఎంపీపీగా కొవ్వూరి జ్యోతిర్మయి శేషుకుమారి ఎన్నికయ్యారు. అనంతరం ఆమె రాజీనామా చేయడంతో ఎంపిపి ఎన్నిక గురువారం నిర్వహించారు. ప్రస్తుతం 20 మందిలో పది మంది ఎంపిటిసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మిగిలిన పది మంది వైసిపిలోనే కొనసాగుతున్నారు. ఈ ఎన్నికకు వైసిపి ఎంపిటిసి గైర్హాజర్యారు. దీంతో బిజెపి అభ్యర్థిగా తేతల సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ధ్రువీకరణపత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.అచ్యుత రామారెడ్డి ఆమెకు అందించారు. ఎన్నికైన సుమను ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువనేత మనోజ్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఎంపిపి సుమకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎన్నికల అధికారి

కో-ఆప్షన్ సభ్యునిగా షేక్ నజీరుద్దీన్

ప్రజాశక్తి - పెరవలి

మండల కో-ఆప్షన్ సభ్యునిగా షేక్ నజీరుద్దీన్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఎన్నిక ప్రత్యేక అధికారులు ఎం.సునీల్ వినయ్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ సిహెచ్.వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. 20 మంది ఎంపిటిసిలకు 19 హాజరయ్యారు. సభ్యుల సమన్వయంతో షేక్ నజీరుద్దీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఆయన కుమారుడు షేక్ ఇస్మాయిల్ కో-ఆప్షన్ సభ్యునిగా పనిచేశారు. ఆయన మృతితో ఈ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.సీతారాంప్రసాద్, వైస్ ఎంపిపిలు వేంద్ర శ్రీనివాస్, మత్త సుశీల, సూపరింటెండెంట్ శ్రీనివాస్ శంకర్ పాల్గొన్నారు.

మురమండ ఉప సర్పంచ్‌గా వీరబాబు

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం మురమండ గ్రామ ఉప సర్పంచ్‌గా యర్రంశెట్టి వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల ప్రత్యేకాధికారి, ఇఒపిఆర్‌డి రాంప్రసాద్ అధ్యక్షతన, సర్పంచ్ అయినవిల్లి రుక్మిణి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. పంచాయతీలో మొత్తం 14 సభ్యులకు 12 మంది ఎన్నికకు హాజరయ్యారు. పార్టీలకతీతంగా వీరబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అయినవిల్లి రుక్మిణి, సీనియర్ టిడిపి నాయకులు ప్రత్తిపాటి రామారావు చౌదరి వీరబాబుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్‌ఎన్‌వి.సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు మెల్లిమి మంగ తదితరులు పాల్గొన్నారు. వీరబాబును గ్రామ నాయకులు ప్రత్తిపాటి రామారావు చౌదరి, దేవళ్ల రామ్మోహనరావు, గన్ని రామారావు, నల్లూరి రామకృష్ణ, గారపాటి బుజ్జిబాబు, అయినవిల్లి వెంకటేశ్వర్లు, మెల్లిమి గంగరాజు, పల్లి సురేష్ తదితరులు అభినందించారు.

మునికూడలి వైస్ ప్రెసిడెంట్‌గా సత్యవేణి

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలం మునికూడలి వైస్ ప్రెసిడెంట్‌గా అనిమెల్లి సత్యవేణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇఒపిఆర్‌డి మూర్తి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. 10 మంది వార్డు సభ్యులు హాజరయ్యారు. టిడిపికి చెందిన ఆరుగురు, వైసిపికి సంబంధించి నలుగురు సభ్యులు ఉన్నారు. నాలుగో వార్డు సభ్యురాలు అనిమెల్లి సత్యవేణిని వీరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, సత్యవేణికి సుభాకాంక్షలుత ఎలిపారు. ఎస్ఐ రాంకుమార్, పంచాయతీ కార్యదర్శి ముని దీప్తి తదితరులు పాల్గొన్నారు.

తాడిపూడి ఉప సర్పంచ్‌గా తమ్మారావు

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని తాడిపూడి గ్రామ ఉప సర్పంచ్‌గా పదవ వార్డు సభ్యుడు పిట్టా తమ్మారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీ ఎన్నికల అనంతరం ఉపసర్పంచ్‌గా విధులు నిర్వహించిన జి.రామలక్ష్మి రాజీనామా చేయడంతో ఈ పదవికి గురువారం ఎన్నిక నిర్వహించారు.' తమ్మారావు ఒక్కరే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవం అయిందని అధికారులు తెలిపారు. ఆర్‌ఒ ఆర్.శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. అనంతరం తమ్మారావుకు అధికారులు ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ ఎన్నికల్లో సర్పంచ్ నామా గోపాలం, కార్యదర్శి భీమేశ్వరరావు, వార్డు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లవరం గ్రామ ఉప సర్పంచ్‌గా లంక ప్రసన్న

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం మండలంలోని మల్లవరం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా లంక ప్రసన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మల్లవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు అధ్యక్షతన సర్పంచ్ విడుదల లక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. 14 మంది వార్డు సభ్యులకు 9 మంది హాజరయ్యారు. ఉప సర్పంచ్‌గా ఆరో వార్డు సభ్యులు లంక ప్రసన్నను 2వ వార్డ్ మెంబర్ నున్నగొప్పుల సన్యాసిరావు ప్రతిపాదించారు. 10వ వార్డు మెంబర్ దాకరపు లోవరాజు బలపరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎవి.గోవిందు, ఎస్ఐ పవన్‌కుమార్, పాల్గొన్నారు.

గోపాలపురం : మండలంలోని మూడు గ్రామపంచాయతీలకు సంబంధించి ఉపసర్పంచ్‌ల ఎన్నిక గురువారం నిర్వహించామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి విఎస్-ఎస్.సింహాద్రిరావు తెలిపారు. గోపాలపురం ఉప సర్పంచ్‌గా వింత అమరప్రసాద్‌రెడ్డి ఎన్నికయ్యారు. మొత్తం 16వార్డు సభ్యులకు 14 మంది హాజరయ్యారన్నారు. ఏడో వార్డు సభ్యుడు వింత ప్రసాద్‌రెడ్డిని ఎన్నుకున్నారన్నారు. వెంకటాయపాలెంలో 12 మంది సభ్యులకు ఆరుగురు హాజరయ్యారని, ఉప సర్పంచ్‌గా ఏడవ వార్డ్ సభ్యుడు వడ్లమూడి రాజేంద్రప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. కొవ్వూరుపాడు గ్రామపంచాయతీలో 10 వార్డులకు గాను 9 మంది సభ్యులు హాజరై ఏడవ వార్డు సభ్యులైన జానపాటి నాగమణిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారని తెలిపారు.

పర్యావరణ రక్షణలో నర్సరీల సేవలు అమోఘం

ప్రజాశక్తి-కడియం

దేశంలో పర్యావరణ పరిరక్షణకు కడియం నర్సరీలు చేస్తున్న సేవలు అమోఘమని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ అన్నారు. ఆయన కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ భవనాన్ని గురువారం సందర్శించారు. కొత్తగా ఎంపికైన అధ్యక్షులు రత్నం అయ్యప్పను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడియం నర్సరీ రైతులు నిత్యం లక్షలాది మొక్కలు ఉత్పత్తి చేసి, దేశం నలుమూలల సరఫరా చేస్తూ దేశాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకు కడియం నర్సరీ రైతులు ఎంతో పాటుపడుతున్నారన్నారు. సెంట్రల్ జైళ్లో కూడా నర్సరీ నిర్వహిస్తున్నామని దానికి కడియం నర్సరీ అసోసియేషన్ తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.రాజకుమార్ అసోసియేషన్ పాలక వర్గం సభ్యులు కొండేపూడి నాగు, తాడాల నాగేశ్వరరావు, గాజుల రత్తయ్య, రత్నం బాబ్జీ, బోడపాటి సత్యనారాయణ, అడ్డగర్ల రమేష్, గాద నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

'సిపి రెడ్డి' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక డీలక్స్ సెంటర్ హీరో షోరూం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రోటరీ క్లబ్ రాజమండ్రి సిటీ అధ్యక్షులు నరసింహారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడారు. 15 ఏళ్లుగా సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సిపి రెడ్డి అధినేత మాట్లాడుతూ దాహార్తుల కోసం ప్రతి రోజు మజ్జిగ, రక్షిత మంచినీరు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నూలి శివ, మత్తల శ్రీనివాసు, సిహెచ్ ప్రసాద్ రెడ్డి, బోర్లగడ్డ మురళి, మెహర్ మధు, సూరిబాబు, వీరబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'సత్యసాయి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం'

ప్రజాశక్తి - సీతానగరం

పురుషోత్తపట్నం శ్రీ సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి హామీ ఇచ్చారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు రెండు నెలల జీతం రూ.20 లక్షల రూపాయల చెక్కును కలెక్టర్ పి.ప్రశాంతి, రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణతో కలిసి అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జీతభత్యాల సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ విషయమై సానుకూలంగా స్పందించారన్నారు. వేసవి దృష్ట్యా తాగునీరు సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.చిన్నరాముడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ బివి.గిరి, యూనియన్ అధ్యక్షులు కట్టమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి తాగునీటి పథకం సిబ్బందికి జీతాల చెక్కు అందిస్తున్న మంత్రి, కలెక్టర్

1 నుంచి ప్రభుత్వ పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు పెంచేందుకు యుటిఎఫ్ కార్యచరణ అమలు చేయబోతుందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు.యుటిఎఫ్ ఆఫీస్ బేరర్ల సమావేశం గురువారం రాజమహేంద్రవరం యుటిఎఫ్ కార్యాల యంలో ఉపాధ్యక్షులు విజయగౌరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ నేతృత్వంలో ఏప్రిల్ ఒకటి నుంచి 15వ తేదీ వరకు ఉపాధ్యాయులంతా ఆయా పాఠశాలల ఆవాస ప్రాంతాల్లో ఎన్‌రోల్‌మెంట్ క్యాంప్ నిర్వహించాలన్నారు. ఊరి బడిని నిలబెట్టేందుకు ఉపాధ్యాయులంతా నడుం కట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపనై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. అందుకోసం కొత్త పుస్తకాలు చదవాలని పిలుపునిచ్చారు. జిల్లాల స్థాయిలో కరపత్రాలు ముద్రించి ప్రభుత్వ పాఠశాలల ఔన్నత్యం గురించి ప్రచారం చేయాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎం.షరీఫ్, రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇవివిఎస్‌ఆర్.ప్రసాద్, శ్రీమణి, చిలుకూరి శ్రీనివాసరావు, దయానిధి, భవాని, కె.రమేష్, శ్రీనివాసమూర్తి, ఎం.శ్రీనివాస్, ప్రకాష్, భూషణం, రూపస్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - కాట్రేనికోన

స్థానిక మార్కెట్ యార్డ్ సమీపంలో పేకాడుతున్న అయిదుగురు వ్యక్తులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1310 స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే సహించేది లేదని ఎస్ఐ అవినాష్ హెచ్చరించారు.

పురుగు మందు తాగిన వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపంతో ఈ నెల 26న వృద్ధుడు పురుగుల మందు తాగాడు. అతను చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. గురువారం పోలీసు వివరాలు ప్రకారం వసంతవాడ గ్రామానికి చెందిన దిడ్ల సత్తియ్య(76) ఇంటి వద్దనే తన భార్యతో ఉంటున్నాడు. ఈ మధ్యకాలంలో సత్తియ్య మతిస్థిమితం సరిగ్గా లేకుండా, అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మనస్థాపం చెందిన అతను బుధవారం పురుగుల మందు తాగాడు. వెంటనే అతనిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము గురువారం తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రౌతులపూడి

రాజవరం నుంచి గంగవరం వెళ్లే రహదారిలో గురువారం ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి చెందాడు. రాజవరం గ్రామానికి చెందిన దార్ల వీరాచార్యులు (66) సైకిల్‌పై వస్తుండగా ట్రాక్టర్ వెనుక భాగంలో పడి అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వడ్రంగి పని చేస్తూ కుటుంబానికి జీవనాధారం కల్పిస్తున్న కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గర్భిణి ఆత్మహత్యపై కేసు నమోదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జి.వేమవరంలో గర్భిణి గండి ప్రవల్లిక ఆత్మహత్య ఘటనలో వేధింపుల కేసుగా నమోదు చేసినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. అత్త, భర్త వేధింపుల వల్ల తన కుమార్తె మరణించిందని ప్రవల్లిక తండ్రి సలాది సత్యనారాయణ చేసిన ఫిర్యాదు మేరకు వేధింపులు కేసుగా నమోదు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపల్ సెంటర్‌లో గురువారం బస్సు ముందు చక్రం ఒక మహిళ కాలు మీదుగా వెళ్లడంతో ఆ మహిళ తీవ్రంగా గాయపడింది. కాకినాడ నుంచి వస్తున్న బస్సు పెద్దాపురం బస్టాండ్‌లోకి వెడుతుండగా అదే సమయంలో నడుచుకుంటూ వెళుతున్న మహిళ పాదం మీదుగా బస్సు ముందు చక్రం వెళ్లడంతో మహిళ గాయపడింది. వెంటనే చుట్టుపక్కల వారు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

రామ్మూర్తి, దినేష్‌ను సత్కరిస్తున్న ముస్లిములు

ఘనంగా ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - యానాం

రంజాన్ ఉపవాసదీక్షలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ యానాం అధ్యక్షుడు అర్థాని దినేష్, నాయకుడు కాటంశెట్టి రామ్మూర్తి ఆధ్వర్యంలో ముస్లిములకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ సందర్భంగా చారిత్రక జామియా మసీదు, వెంకటరత్నం నగర్‌లో ఇఫ్తార్ విందుకు అధిక సంఖ్యలో ముస్లిములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెల్లం చిన్న, చెక్కల అరుణ్ కుమార్, శ్రీమంతుల శ్రీధర్, జామియా మసీదు అధ్యక్షుడు ఎస్ఎం జిలానీ, వైస్ ప్రెసిడెండ్ కరీమ్, ట్రెజరర్ జిలానీ, సెక్రటరీ సుభానీ, జాయింట్ సెక్రటరీ ఎండి గౌస్ మొహియుద్దీన్, ముస్లిం పెద్దలు తాజుద్దీన్ బాషా, ఫిరోజ్ మహ్మద్, హమీద్ నవాజ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషణతో కూడిన విద్య

ప్రజాశక్తి-కిర్లంపూడి

స్థానిక శివాలయం వీధిలోని ఎంపిపి మెయిన్ పాఠశాలలో మూడు రోజులపాటు అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. పోషణ పడాయి, శిక్షణ గురువారం ముగిశాయి. చిల్లంగి కిర్లంపూడి సెక్టార్ పరిధిలో గల 44 మంది అంగన్వాడీ టీచర్లకు సూపర్ వైజరులు జి.సునీత బుసమ్మ శిక్షణ ఇచ్చారు. సిడిపిఒ పూర్ణిమ పాల్గొని మాట్లాడారు.

అధికారుల చొరవతో మహిళకు న్యాయం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

పాండవులపాలెంలో ఇటీవల ఒక భూమి తగాదా విషయంలో ఒక మహిళకు జరిగిన అన్యాయంపై అధికారుల చొరవతో ఆమెకు న్యాయం చేశారు. ఇరటా లక్ష్మికి చెందిన భూమిలోకి ఆమెను వెళ్లకుండా అడ్డాల సూర్యనారాయణ, అడ్డాల వీరన్న అడ్డుకోవడంతో లక్ష్మి సామాజిక మాధ్యమాల్లో వీడియో రిలీజ్ చేయడంతో సమస్య ఉన్నత అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో గురువారం అధికారులు స్పందించి ఇరువర్గాల మధ్య ఉన్న ఇబ్బందులను తొలగించి లక్ష్మికి తక్షణమే తనకున్న భూమి డాక్యుమెంటు ప్రకారం దారి ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారు.

ఆర్ట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - రాజానగరం

రాజమహేంద్రవరంలో ఏప్రిల్ 4న నిర్వహించనున్న ఆర్ట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని నన్నయ విసి ఎస్.ప్రసన్నశ్రీ కోరారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీని ఏపి సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి సందర్శించి విసిని కలిశారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఈ నెల 4న అమరావతి చిత్రకళా వీధి పేరుతో ఆంధ్రస్ మోస్ట్ వైబ్రెంట్ ఆర్ట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, సాంస్కతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ హాజరవుతారని తెలిపారు. విశ్వవిద్యాలయం తరపున విసిని ఆహ్వానించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల తరపున విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విసి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆంధ్రాస్ ఆర్ట్ ఫెస్టివల్ లో విశ్వవిద్యాలయం కళాశాలల విద్యార్థులకు ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ఉచితంగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. విశ్వవిద్యాలయం తరపున ఆర్ట్ మరియు సాంస్కతిక కార్యక్రమాలలో పాల్గొనే విద్యార్థులు పిఆర్ఒను సంప్రదించాలన్నారు. ఈ మేరకు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కె.రమణేశ్వరి, డాక్టర్ రాజరాజేశ్వరి దేవి, పిఆర్ఒ పాల్గొన్నారు.

'హృదయాలయం'లో ఆర్‌డిఒ తనిఖీలు

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు మండలం శంకరాపురంలోని హృదయాలయం మానసిక వికలాంగుల పాఠశాల, పునరావసకేంద్రాన్ని కొవ్వూరు ఆర్‌డిఒ రాణిసుస్మిత బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పిల్లలకు అందిస్తున్న సదుపాయాలను, పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. వసతి గదులు, భోజనశాల, ఆహార పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచడంపట్ల నిర్వాహకులు దండే గణేష్‌బాబు, బలగం విశాలాక్షి, సిబ్బందిని అభినందించారు. తనకు చేతనైన మేరకు సహకారం అందిస్తానని తెలిపారు. ఆమె వెంట తహశీల్దార్, విఆర్ఒ ఉన్నారు.

ఘనంగా రామ్‌చరణ్ పుట్టినరోజు

ప్రజాశక్తి -దేవరపల్లి

వికలాంగుల మధ్య సినీనటుడు రామ్‌చరణ్ పుట్టిన రోజును గురువారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన ప్రోగ్రామ్ కమిటీ అధ్యక్షులు కౌలురి సత్తిబాబు ఆధ్వర్యంలో గొల్లగూడెంలోని భారతి వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో ఈ వేడుకలు నిర్వహించారు. తొలుత కేక్ కటింగ్ చేసి రామ్‌చరణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గోపాలపురం నియోజవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

ప్రజాశక్తి-నల్లజర్ల

పాస్టర్ ప్రవీణ్‌కుమార్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలని మాదిగ రక్షణ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నల్లజర్ల ఎన్‌టిఆర్ కూడలి వద్ద పాస్టర్ ప్రవీణ్ మృతిపై నిరసన తెలిపారు. కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అలాగే పోతవరం గ్రామంలో పొదల్లోకి విసిరేసిన పసిపాప మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కేసులో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కండేల్లి శేఖర్, కాకర్లమూడి రాజేశ్వరరావు,కంకిపాటి వెంకట్, రాపాక కష్ణ,మర్రి రమేష్,ఎంట్రపాటి ఇజ్రాయేలు, చదలవాడ ఏసురాజు తాడిగడప సిద్దు, వి.అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో రోడ్డుకిరువైపులా చిరు వ్యాపారాలు చేసుకుంటున్న పలువురికి ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా గొడుగులు పంపిణీ చేశారు. గురువారం స్థానిక ఎంఎల్ఎ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన గొడుగులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ చిరు వ్యాపారుల సంక్షేమం కోసం స్వర్ణాంధ్ర రాంబాబు చేస్తున్న సేవలు అమూల్యమన్నారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ రోడ్డు కిరువైపులా చిరు వ్యాపారుల కోసం గొడుగులు ఉచిత రీతిన అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గొడుగులు కావాల్సిన వారు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫోటోలతో లాలాచెరువులోని స్వర్ణాంధ్ర సేవా సంస్థ కార్యాలయాన్ని స్వయంగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.సత్యనారాయణ, మజ్జి రాంబాబు, కోసూరి చండీప్రియ, ఉప్పులూరి జానకిరామ్, అజ్జరపు రమేష్, కాశి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'పై సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై ఎంపిడిఒ ఎం.భారతి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో కూలీల మస్తర్లు, బడ్జెట్, 100 రోజుల పని దినాలు, నరేగా ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ 100 రోజుల పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచ ప్రాధాన్యత కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పొలాల వద్ద చెరువులు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నరేగా ప్రాధాన్యత అంశాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ చట్టం అమల్లో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్ట్ అధికారి నాగశేష వేణి, నరేగా సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వీలునామా దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, డోర్ నెం. 3-119/3రు కాపురస్తులు **కడియాల శ్రీనివాసకుమార్ గారి భార్య కడియాల లలితాకుమారి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 28-6-1995 సం॥రం తేదీన నా తండ్రి గారు అయిన గుబ్బల సత్యనారాయణ గారు నాకు వ్రాయించి యిచ్చిన వీలునామా దస్తావేజు నెం. 234/1995 (SRO, కాకినాడ) ను నేను ది. 26-1-2025వ తేదీన నా సోదరుడు పెదపూడి మండలం, పెదపూడిలో గల స్కూలుకు వెళ్లి తిరిగి రామేశ్వరం గ్రామం దగ్గరకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ వీలునామా దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది సెల్ నెంబరుకు గాని, అడ్రసు నందు గాని తెలియజేయగలరు.

కడియాల లలితకుమారి
W/o. శ్రీనివాసకుమార్, ఇంద్రపాలెం
సెల్: 78935 73429

స్వయం సహాయ సంఘాలకు శిక్షణ

ప్రజాశక్తి - పెరవలి

మండల సమాఖ్య కేంద్రంలో గురువారం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌డిఎ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బండారు రామకృష్ణ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి స్వయం సహాయక సంఘాలకు వార్షిక రుణ, జీవనోపాదుల ప్రణాళికల తయారీపై శిక్షణ ఇచ్చారు. ప్రతి గ్రామ సంఘం నుంచి పదో తరగతి చదువుకున్న ఐదు ఆరుగురిని ఎన్యూమరేటర్లుగా నియమించామన్నారు. అన్ని గ్రామాల్లో 300 మందిని గుర్తించామన్నారు. వారిలో మొదటి బ్యాచ్ గా 50 మందికి శిక్షణ ఇచ్చామని రామకృష్ణ తెలిపారు.

అభివృద్ధి అంశాలపై చర్చ

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎంపిపి గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై చర్చజరిగింది. సమస్యలను పరిష్కరించడానికి సభ్యులందరూ హాజరు కావాలని ఎంపిడిఒ ఎం.భారతి అన్నారు. ఈ సమావేశంలో మండల అభివద్ధికి సంబంధించిన అనేక ముఖ్యమైన తీర్మానాలు, మండలంలో అభివద్ధి పనులను వేగవంతం చేయడానికి అధికారులు సభ్యులు కృషి చేయాలని కోరారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, కోరుపల్లి గ్రామం, డో.నెం. 2-27 కాపురస్తులు ఊబా రామకృష్ణ, తండ్రి: వెంకటేశ్వరరావు అను నా యొక్క పాస్‌పోర్టు నెం. **M7176857** ది. 15-03-2025న నిడదవోలు బస్టాండ్ దగ్గర నుంచి మా ఇంటికి వెళ్ళుచుండగా దారి మధ్యలో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

ఊబా రామకృష్ణ
తండ్రి: వెంకటేశ్వరరావు
ఫోన్: 9581384870

ఏకకాలంలో వాటర్ ట్యాంకుల శుభ్రత

ప్రజాశక్తి- తాళ్లపూడి

మండలంలోని అన్ని గ్రామాల్లోనూ గ్రామీణ నీటి సరఫరా పథకం పరిధిలోకి వచ్చే అన్ని మంచినీటి ట్యాంకులను కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఏకకాలంలో శుభ్రపరిచామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ సూర్జహాన్ తెలిపారు. సంబంధిత శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గోదావరి శుద్ధి చేసిన వాటర్ ట్యాంకులను కూడా ఇదే సమయంలో శుభ్రపరిచామన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KAKINADA DIVISION

Tenders are invited from contractors for NIT No. 82 & 83/2024-25, Dt: 27-03-2025 in Dr. B.R. Ambedkar Konaseema District for 2 works ie., Alamuru & Ravulapalem, ranging from Rs. 17.30 Lakhs to Rs. 25.00 Lakhs.
Last date for receipt of tender Dt: 11-04-2025 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457.

Sd/- **EXECUTIVE ENGINEER**
APEWIDC, Kakinada

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఆర్‌డిఎస్ఎస్ పనుల్లో భాగంగా పాలంగి సబ్ స్టేషన్ పరిదిలోని 11కెవి చివటం ఫీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపేస్తామని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. చివటం గ్రామ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రతి విద్యార్థీ చిన్నతనం నుండి అంతరిక్ష జ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్ఎం దున్నా దుర్గారావు అన్నారు. అంతరిక్షంలో నడిచిన మొదటి పాదచారిగా గుర్తింపు పొందిన యూరీగగారిన్ వర్ధంతి గురువారం పాఠశాలలో నిర్వహించారు. గగారిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు గగారిన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పోలేరమ్మ జాతరలో అశ్లీల నృత్యాలు

యు. కొత్తపల్లి : మూలపేటలో పోలేరమ్మ జాతరలో బుధవారం అర్ధరాత్రి అశ్లీల నృత్యాలు ప్రదర్శించారు. దీనిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని నివారించవలసిన నాయకులే దగ్గరుండి నిర్వహించడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు. పోలీసుల ఉదాసీన వైఖరిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని పలు రహదారి నిర్మాణ పనులకు రూ.6,85 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, పైల సాంబశివరావు, ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడారు. మండలాభివద్ధికి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసిన ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

తుని పురపాలక సంఘం

ఆర్ఒసి నెం. 388/2017/ఇ1 — తేది.27-03-2025

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

తుని పురపాలక సంఘము నందు 15వ ఆర్థిక సంఘ నిధులు నుండి 6 పనులు మరియు సాధారణ నిధుల నుండి 16 పనులు చేపట్టి పూర్తిచేయుటకు "ఇ" ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది. 01-04-2025 ఉదయం గం॥ 11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ, ఫోన్ నెం. 9849905806, 9849919375, 08854-253506, e-mail: tunimunicipality@gmail.com

సం/- **ఎ.వెంకటరావు**
కమిషనరు, తుని పురపాలక సంఘం

గ్రామపంచాయతీ కార్యాలయం, పోతవరం

టెండరు నోటీసు

రి.క. నెం.8/2025 — తేది.25-03-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, పోతవరం గ్రామపంచాయతీకి 2025-26 సం॥మునకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 29-03-2025 సం॥ము తేదీ శనివారం మధ్యాహ్నం 12.00 గంటల వరకు పోతవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సదరు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి, సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి అయిటముల వివరము	టెండరు ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన ముగ్గు, బ్లీచింగ్, మొ॥ ప్రజారోగ్య సామాగ్రి సప్లయి చేయుటకు	రూ. 200/-
2	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన చేతిపైపులు మరియు కుళాయి విడిభాగములు సప్లయి చేయుటకు	రూ. 200/-
3	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన వీధి దీపముల విడిభాగములు మరియు క్రొత్త ఎల్ఇడి లైట్లు సప్లయి చేయుట	రూ. 200/-
4	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన స్టేషనరీ మరియు బుక్కు ఫారములు సప్లయి చేయుటకు	రూ. 200/-
5	2025-2026 సంవత్సరమునకు గాను వీధి లైట్లు రిపేర్లు చేయుటకు	రూ. 200/-

సం/- **శ్రీ వడలి కొండయ్య**, సర్పంచ్, గ్రామపంచాయితీ, పోతవరం
సం/- **శ్రీ జి.లక్ష్మినారాయణ**, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ. పోతవరం

ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సిబ్బందితో ఏప్రిల్, మే, జూన్ నెలల ఉపాధి కల్పన ప్రణాళికలో భాగంగా పంచ ప్రాధాన్యాలు అయిన పశువుల నీటి తొట్టెల నిర్మాణం, ఫారం పాండ్‌లనిర్మాణం, పంట కాలువల పూడిక తీత, సాగు నీటి చెరువుల పూడిక తీత, సగటు వేతనం రోజుకు రూ.290 ఉండేలా చూడటం అంశాలపై సమీక్షించారు. సిబ్బంది పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్, ఇసి, సిఒ, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కం సెషన్స్ జడ్జి (MACT) అమలాపురం వారి కోర్టులో
M.V.O.P. No. 53/2023

Between:
విప్పర్తి శివ నాగ వీర వెంకటలక్ష్మి దుర్గాదేవి **-పిటీషనరు**
మరియు
అడ్డాల తరుణ్‌కుమార్ అండ్ అనదర్ **-రెస్పాండెంట్స్**

To:
1. అడ్డాల తరుణ్‌కుమార్, S/o. శివ మోహన్‌రావు, డో.నెం. 4-2-3, తోటవారి వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా ***-1వ రెస్పాండెంటు***

పై నెంబరు కోర్టులో పిటీషనరు రెస్పాండెంట్లు నుండి Compensation Amount యిప్పించవలసినదిగా కోరుతూ U/S 166 MV Act 1988, R/W R-455, AP Rules 1989 (Amended Act 54/1994) క్రింద పిటీషను దాఖలు చేసినారు. సదరు 1వ రెస్పాండెంటు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకోనందున **ది. 11-4-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** 1వ రెస్పాండెంటు పైన తెలిపిన వారి కోర్టులో స్వయంగా గాని, వకీలు వారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

అబ్బిరెడ్డి సురేష్
అమలాపురం — పిటిషనరు తరపు న్యాయవాది
26-3-25 — అమలాపురం, సెల్:9347821928

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 13/2024

Between:
నల్లమిల్లి శివానందరెడ్డి **-వాది**
మరియు
జగదీష్ ప్యాకెజ్స్, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్ట్‌నర్, కె.జగదీశ్వరరెడ్డి మరియు వగైరా **-ప్రతివాదులు**

To:
1వ ప్రతివాది: జగదీష్ ప్యాకెజ్స్, పార్టనర్‌షిప్ పేరా రామచంద్రాపురం, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్: కర్రి జగదీశ్వరరెడ్డి
2వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాదులు అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి — అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 — సెల్: 9912946959

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 14/2024

Between:
గొలుగూరి కుమార్‌రెడ్డి **-వాది**
మరియు
కర్రి జగదీశ్వరరెడ్డి **-ప్రతివాది**

To:
1వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి — అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 — సెల్: 9912946959

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 15/2024

Between:
కట్టా సత్యనారాయణ **-వాది**
మరియు
జగదీష్ ఫ్లప్ ట్రేస్ ప్యాకెజ్స్, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్, కె.జగదీశ్వరరెడ్డి మరియు వగైరా **-ప్రతివాదులు**

To:
1వ ప్రతివాది: జగదీష్ ప్యాకెజ్స్, పార్టనర్‌షిప్ పేరా రామచంద్రాపురం, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్: కర్రి జగదీశ్వరరెడ్డి
2వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాదులు అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి — అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 — సెల్: 9912946959

వీలునామా దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, డోర్ నెం. 3-119/3రు కాపురస్తులు **కడియాల శ్రీనివాసకుమార్ గారి భార్య కడియాల లలితాకుమారి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 28-6-1995 సం॥రం తేదీన నా తండ్రి గారు అయిన గుబ్బల సత్యనారాయణ గారు నాకు వ్రాయించి యిచ్చిన వీలునామా దస్తావేజు నెం. 234/1995 (SRO, కాకినాడ) ను నేను ది. 26-1-2025వ తేదీన నా సోదరుడు పెదపూడి మండలం, పెదపూడిలో గల స్కూలుకు వెళ్లి తిరిగి రామేశ్వరం గ్రామం దగ్గరకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ వీలునామా దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది సెల్ నెంబరుకు గాని, అడ్రసు నందు గాని తెలియజేయగలరు.

కడియాల లలితకుమారి
W/o. శ్రీనివాసకుమార్, ఇంద్రపాలెం
సెల్: 78935 73429

ప్రకటన

నా క్లయింట్ తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, టీచర్స్ కాలనీ, శ్రీరామనగర్ పోస్ట్, డోర్ నం.17-31-9 కాపురస్తులు **యెన్నంశెట్టి లేటు అప్పలనాయుడు గారి కుమారుడు యెన్నంశెట్టి రాములు అనే రాములు నాయుడు,** వయస్సు 71 సంవత్సరములు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ వయస్సురీత్యా, వృద్ధాప్య సమస్యలరీత్యా, నరముల సమస్యల వలన Brain Stroke వచ్చినది. నా క్లయింట్ అనారోగ్య సమయంలో, నా క్లయింట్‌ని నమ్మించి, నిస్సహాయుడిని చేసి, మోసం చేసి కొంతమంది ఖాళీ ప్రామిసరీ నోట్ల మీద, ఖాళీ స్టాంప్ పేపర్స్ మీద మరియు ఖాళీ Conquest పేపర్స్ మీద, ఖాళీ చెక్కుల మీద సంతకములు తీసుకున్నారని తెలియవచ్చినది. నా క్లయింటు మెరుగైన వైద్యం తీసుకున్నందున ఆరోగ్యం కుదుటపడినది. నా క్లయింట్ అనారోగ్య సమయములో చేసిన లావాదేవీలు ఏమియు చెల్లవు అని తెలియజేయుచున్నారు. ఆ సమయంలో లావాదేవీలుపై, ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో ఈ దిగువ తెలియజేసిన అడ్రస్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసినదిగా తెలియజేయు చున్నాము. లేనియెడల తదుపరి వచ్చు క్లెయిమ్‌లు నా క్లయింట్‌ను బైండ్ చేయవు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఎం.సూర్యమోహనరావు
అడ్వకేట్, డో.నెం.12-1-25/3
జిల్లా కోర్టు వెనుక, శేషయ్యమెట్ట
రాజమండ్రి, సెల్: 9494008816

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమండ్రి 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 1/2024, O.S. 480/2017

Between:
చుక్కా ముత్యాలమ్మ W/o. పాండురంగ, హిందూ,వయసు.50, R/o. డో.నెం. 12-12-3గొర్రెలవారి వీధి, ఆర్యాపురం, రాజమండ్రి ***...DHr***

AND

1. పాట్నాల పోతురాజు, S/o, late రామయ్య, హిందువు, వయస్సు 55, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
2. పాట్నాల సత్య శ్రీనివాసు, S/o. పోతురాజు, హిందువు, వయస్సు 35, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
3. పాట్నాల రాజేష్, S/o. పోతురాజు, హిందువు, వయస్సు 30, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
4. గొర్రెల లక్ష్మి,W/o. గణేష్, D/o. పాట్నాల పోతురాజు, హిందువు, వయస్సు 30, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
5. పాట్నాల దుర్గ, D/o. పాట్నాల పోతురాజు, హిందువు, వయస్సు 25, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

...JDrs

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr's తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 23-4-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

E.G.District, Rajahmundry Sub-registry, Rajamahendravaram Mandal, Rajamahendravaram Municipality, Ward No. 9 Door No. 17-18-5/1,T.S.No; 122Pold D.No;9/250. Mangalore led house and vacant site in three items they are within the following boundaries:

Item No:I.
EAST: Patnala Apparao Joint wall in between of this property between 14 feet. **SOUTH:** 3rd Item property 9-10 feet. **WEST:** Pilli Suryakantham and others property 4 feet. **NORTH:** Patnal Venkataramana's Joint wail. 9-4 feet.
In-between the following boundaries and extent of 15 Sq Yards with all easement rights.

Item No;II.
EAST: MUMMIDI PADDA RAJU'S COUMPOUND WALL 37.6 feet. **SOUTH:** CHINA PARUPALLI'S PROPERTY 2 feet. **WEST:** Some extent of PATNAL APPARAO'S PROPERTY and Item No;III. 37.6 feet. **NORTH:** MAIN ROAD. 3 feet.
In-between the following boundaries and extent of 10.4/9 Sq Yards with all easement rights.

Item No;III.
EAST: ITEM NO II 3-0 feet. **SOUTH:** CHINA PARUPALLI'S PROPERTY 19-8 feet. **WEST:** PILLI SURYAKANTHAM AND OTHERS-5.0 feet. **NORTH:** Some extent of Ist Item and Patnala Apparao's property. 19-8 feet.
In-between the following boundaries and extent of 6-2/3, Sq Yards with all easement rights.
The property situated within the above boundaries with all kinds of easementary rights etc.,

DHr విలువ : రూ.4,00,000-00
అమీనా విలువ : రూ.6,40,000-00
మార్కెట్ విలువ: రూ. 6,40,000-00
JDr విలువ: ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

కె.ఎల్.ఆర్.ప్రకాష్, అడ్వకేట్
డో.నెం. 17-15-8/4, కృష్ణ నగర్
రాజమండ్రి — సీతంపేట, రాజమండ్రి
27-03-25 — సెల్: 9849474406